# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 206 పేజీలు - 6 మంగళవారం 18 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## మణిపూర్‌లో తాజా పరిస్థితిపై కేంద్ర హెూంమంత్రి సమీక్ష



**తొలి అక్షరం/ఢిల్లీ, జూన్ 17:**మణిపూర్‌లో భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని హెూంశాఖ కార్యాలయంలో సమావేశం జరిగింది. మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరిస్థితిని మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా, ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ తపన్ దేకా, ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే, మణిపూర్ భద్రతా సలహారు కుల్దీప్ సింగ్, మణిపూర్ చీఫ్ సెక్రెటరీ వినీత్ జోషి, మణిపూర్ డీజీపీ రాజీవ్ సింగ్, అస్సాం రైఫిల్స్ డీజీ ప్రదీప్ చంద్రన్ నాయర్ ఈ సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.

## 'రాయ్‌బరేలి'కే రాహుల్‌గాంధీ.. 'వాయనాడ్'లో పోటీకి ప్రియాంకాగాంధీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 17:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. లోక్‌సభ స్థానాలు కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు.వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారనేది ఇప్పటి వరకు ఉత్కంఠగా సాగింది. తాజాగా, ఈ విషయంలో రాహుల్ నిర్ణయం ప్రకటించారు. వయనాడ్ ఎంపీ సీటును రాహుల్ వదులుకున్నారు. రాయ్‌బరేలీ ఎంపీగా తాను కొనసాగనున్నట్లు రాహుల్ స్పష్టం చేశారు. వయనాడ్ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డానని, అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతుంది అని రాహుల్ స్పష్టం చేశారు. కాగా, వయనాడ్ స్థానం నుంచి ప్రియాంక గాంధీని బరిలోకి దింపాలని నిర్ణయించామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు.అయితే, ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేస్తుండటం ప్రియాంక గాంధీకి ఇదే తొలిసారి కావడం గమనార్హం. రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో ఈ స్థానానికి త్వరలోనే ఉపఎన్నికలు జరిగే అవకాశం ఉంది. 'వయనాడ్‌కు ప్రాతినిధ్యం వహించగలిగినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను, రాహుల్ గాంధీ లేరనే పరిస్థితి కల్పించను' అని ప్రియాంక ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ విషయమై సోమవారం కాంగ్రెస్ ముఖ్యనేతలంతా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. రాహుల్? గాంధీని పార్లమెంట్?లో ప్రతిపక్ష నేతగా ఎన్నుకోవాలా వద్దా? అనే విషయంపైనా చర్చించినట్లు సమాచారం. అయితే, దీనిపై ఎలాంటి ప్రకటనా రాలేదు.రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ స్థానంలో కొనసాగుతుండటం మంచి విషయమన్నారు కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్. అలాగే ప్రియాంక గాంధీ వయనాడ్ నుంచి పోటీలో దిగుతుండటం స్వాగతించదగినదని వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 17 :** తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ జరిగింది. 28 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్రం ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాత్కాలికంగా బదిలీల? ప్రక్రియ చేపట్టింది. ఆ తర్వాత రాష్ట్రంలో సార్వత్రిక ఎలక్షన్? కోడ్? అమలు కావడంతో బదిలీ ప్రక్రియను నిలిపివేసింది. ఇప్పుడు ఎన్నికలు ముగియడంతో పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా ఐపీఎస్?లకు స్థానచలనం కల్పించింది. **ఐపీఎస్‌ల బదిలీలు ఇలా..:** జగిత్యాల జిల్లా ఎస్పీగా అశోక్ కుమార్, సూర్యాపేట జిల్లా ఎస్పీగా సన్‌ప్రీత్ సింగ్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే, జోగులాంబ గద్వాల ఎస్పీగా టి.శ్రీనివాసరావు, అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) జాయింట్ డైరెక్టర్‌గా రుతురాజ్, సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి, కుమురంభీం అసిఫాబాద్ ఎస్పీగా డీవీ శ్రీనివాసరావు, బాలానగర్ డీసీపీగా కె.సురేశ్ కుమార్, మహబూబ్‌నగర్ ఎస్పీగా జానకి ధరావత్, సైబర్ సెక్యూరిటీ

వివరాలు 2లో

## రాజ్యసభలో బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్‌గా కేఆర్ సురేశ్‌రెడ్డి..

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 17:** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత కేఆర్ సురేశ్‌రెడ్డిని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. ప్రస్తుతం ఫ్లోర్‌లీడర్‌గా కే కేశవరావు కొనసాగుతుండగా.. ఆయన స్థానంలో కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమిస్తున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభ, లోక్‌సభ సెక్రెటరీ జనరల్స్‌కు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు విడివిడిగా లేఖ రాశారు. మొన్నటి వరకు ఫ్లోర్ లీడర్‌గా కొనసాగిన కే కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.



## పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు : చంద్రబాబు




**తొలి అక్షరం/అమరావతి,జూన్ 17 :** ఏపీ సీఎం చంద్రబాబు నేడు పోలవరం సందర్శనకు వెళ్లారు. ప్రాజెక్ట్ పరిశీలన అనంతనం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలు ఎదుర్కొందని అన్నారు.ఏడు మండలాలు వచ్చినందునే ప్రాజెక్టు మొదలుపెట్టామని.. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో పెట్టారని పేర్కొన్నారు. రాయలసీమకు కూడా గోదావరి జలాలు తీసుకెళ్లే పరిస్థితి వస్తుందని.. 15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వే పై డిశ్చార్జ్ అవుతాయని తెలిపారు. టీడీపీ హయాంలోనే 72 శాతం ప్రాజెక్టు పూర్తి చేశామని.. రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారని మాజీ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు.వైసీపీ ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బంది కూడా మార్చారు. డయాఫ్రమ్ వాల్ ను గత ప్రభుత్వం కాపాడుకోలేదన్నారు. ప్రాజెక్టుపై వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించానన్నారు. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుందన్నారు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారన్నారు.చైనాలోని త్రీగోర్జెస్ నది కంటే ఎక్కువ ప్రవాహం ఉన్న ప్రాజెక్టు ఇది. గతంలో ప్రాజెక్టు కొనసాగి ఉంటే 2020

వివరాలు 2లో

## గవర్నర్లుగా తెలంగాణకు అశ్వినీ కుమార్ చౌబే, కర్ణాటకకు కిరణ్ కుమార్ రెడ్డి?!

### - దేశవ్యాప్తంగా గవర్నర్ల మార్పుకు రంగం సిద్ధం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 17 :** జాతీయ రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. అన్ని రాష్ట్రాల గవర్నర్లను మార్చడానికి రంగం సిద్ధమయింది. కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రాల గవర్నర్ల మార్పులు చేర్పులు చేయబోతోంది.ప్రస్తుతం తెలంగాణకు ఉన్న ఇన్ ఛార్జీ గవర్నర్ సిపి. రాధాకృష్ణన్ పాండిచ్చేరి, జార?ండ్ గవర్నర్ గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు మాజీ కేంద్ర మంత్రి అశ్వినీ కుమార్ చౌబే గవర్నర్ కాబోతున్నట్లు సమాచారం. ఇదిలావుండగా తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోందని తెలుస్తోంది. మోడీకి అత్యంత నమ్మకస్తుడైన అశ్వినీ కుమార్ చౌబేను తెలంగాణ గవర్నర్‌గా నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిసివున్నప్పుడు (ఉమ్మడి ఏపి) ముఖ్యమంత్రిగా పనిచేసిన బిజెపి నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డిని కర్నాటక



రాష్ట్రానికి గవర్నర్ గా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా కిషన్ రెడ్డి...



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 17 :** త్వరలో జమ్మూకశ్మీర్, హరియాణా, మహారాష్ట్ర, ఝూర?ండ్‌లలో ఎన్నికలు ఈ నాలుగు రాష్ట్రాలకు ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం హరియాణాకు ఇన్‌ఛార్జ్‌లుగా ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ దేవ్ మహారాష్ట్ర బాధ్యతలు భూపేంద్ర యాదవ్, అశ్వినీ వైష్ణవ్‌లకు త్వరలో ఎన్నికలు జరగనున్న జమ్మూకశ్మీర్, హరియాణా, మహారాష్ట్ర, ఝూర?ండ్‌లకు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. దీనిలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జమ్మూకశ్మీర్ బాధ్యతలు అప్పగించింది. హరియాణాకు ఇన్‌ఛార్జ్‌లుగా ధర్మేంద్ర ప్రధాన్, బిప్లవ్ దేవ్‌లను నియమిం చింది. మహారాష్ట్ర బాధ్యతలు భూపేంద్ర యాదవ్, అశ్వినీ వైష్ణవ్‌కు అప్పగించడం జరిగింది. ఇక శివరాజ్‌సింగ్ చౌహాన్, హిమంతబిశ్వశర్మలనుఝూర?ండ్ఇన్‌ఛార్జ్‌లుగా నియమిస్తున్నట్లు ప్రకటించింది.

# ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించాలి

**- మంత్రులు కొండా సురేఖ, సీతక్క**

**- బంధన్ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రులు**





**తొలి అక్షరం/హనుమకొండ, జూన్ 17 :** పేదలందరికి వైద్యులు వ్యాపార దృష్టితో కాకుండ సేవా దృక్పధంతో వైద్యం అందించేందుకు ముందుకు రావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గ్రామీణాభివృద్ధి, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్కలు అన్నారు. సోమవారం హనుమకొండ పద్మాక్షి గుట్ట వైపు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన బంధన్ ఆసుపత్రిని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉన్నత చదువులు చదువుకుని విదేశాలకు వెళ్లకుండా స్వంత ప్రాంతంలో ఉన్నత వర్గాలతో పాటు పేదలకు వైద్యం అందించాలన్న ఆశయంతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అందరికి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశం చేసిన విధంగా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేట్ వైద్యం అందించి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వెళ్లే అవకాశం లేకుండా వైద్యం అందించాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ దాస్. డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివ రావు, డాక్టర్ పోలా నటరాజ్. డాక్టర్ సుధాకర్. డాక్టర్ ఉదయ్ సింగ్. డాక్టర్ తిరుపతి రెడ్డి డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, డాక్టర్ కాళిప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ లక్ష్మణ్, శ్రీవాని, నవీన్ రెడ్డి, ప్రియదర్శిని రెడ్డి, రమేష్ గౌడ్. జయశ్రీ గౌడ్, త్రినాధ్ గౌడ్, మౌన గౌడ్ లను మంత్రులు ఘనంగా సత్కరించారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**- రాష్ట్ర ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీతక్క**



**తొలి అక్షరం/ములుగు, జూన్ 17 :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క అన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి



**తొలి అక్షరం/కోదాడ, జూన్ 17:**కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి ఉత్తమ్ పద్మావతి దంపతులు కుటుంబ సమేతంగా తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.క్రింద తిరుపతిలో పద్మావతి అమ్మవారి ఆలయాన్ని,శ్రీ కాళహస్తి లో వాయి లింగేశ్వర సహిత జ్ఞాన ప్రసూనాంబికా దేవి స్వామివార్ల దక్షిణామూర్తిని,పలు ఆలయాలను సందర్శించారు.

## 19న కేంద్ర మంత్రులు కిషన్, బండి రాక...

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 17:** తెలంగాణ రాష్ట్రానికి ఎల్లుండి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాబోతున్నారు. ఇక, కేంద్రమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి రాష్ట్రానికి వస్తుండటంతో వారికి స్వాగతం పలికేందుకు భారతీయ జనతా పార్టీ భారీగా ఏర్పాట్లు చేస్తుంది. భారీ ర్యాలీతో పాటు బీజేపీ పార్టీ ఆఫీస్ దగ్గర సభ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్ చుట్టూ పక్కల జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఇక, బుధవారం మధ్యాహ్నం బేగంపేట ఎయిర్ పోర్టు లో కిషన్ రెడ్డీ, బండి సంజయ్ లకి బీజేపీ శ్రేణులు భారీగా స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు ర్యాలీ తీయనున్నారు. ఆ తర్వాత సన్మాన సభలో పాల్గొంటారు. చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారిని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు దర్శించుకోనున్నారు.అయితే, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆ శాఖలో అధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఈ నెల 30లోగా కనీసం ఆరు గనులను వేలం వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర సర్కార్ సూచించింది. ఇక, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ పదవి బాధ్యతలను తీసుకున్నా తర్వాత దేశవ్యాప్తంగా నెలకొన్న తాజా పరిస్థితులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.



# తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

బ్యూరో ఎస్పీగా హర్షవర్ధన్, శంషాబాద్ డీసీపీగా బి.రాజేశ్, మేడ్చల్ జోన్ డీసీపీగా ఎన్.కోటిరెడ్డి, వికారాబాద్ ఎస్పీగా కె.నారాయణరెడ్డి, టీజీఎస్పీ సెకండ్ బెటాలియన్ కమాండెంట్‌గా నికితా పంత్, నల్గొండ ఎస్పీగా శరత్ చంద్రపవార్, రైల్వేస్ ఎస్పీగా చందన దీప్తి, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా, యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా సాయి చైతన్య, హైదరాబాద్ నార్త్‌జోన్ డీసీపీగా సాధనరష్మి పెరుమాళ్, డిచ్‌పల్లి ఏడో బెటాలియన్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని, మంచిర్యాల డీసీపీగా ఎ.భాస్కర్, జనగామ వెస్ట్‌జోన్ డీసీపీగా బి.రాజమహేంద్ర నాయక్, టీజీఎస్పీ రెండో బెటాలియన్(యాపలగూడ ఆదిలాబాద్) కమాండెంట్‌గా నితికా పంత్

# ఈ సారి మట్టితో 70 అడుగుల ఖైరతాబాద్ మహాగణపతి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 17:** హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మహా గణపతి ఏర్పాటుకు కర్ర పూజ నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. కర్ర పూజ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ సారి మట్టితో 70 అడుగుల మహాగణపతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. 11 రోజుల పాటు గణేశ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి ప్రసాద పంపిణి చేస్తామని చెప్పారు.మహాగణపతి గణేశుడి నిర్మాణ పనులు షురూ చేస్తామని అన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. పోలీసు భద్రత పెంపు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తామని అన్నారు. కాగా, ఏడాది సెప్టెంబరు 7న వినాయక చవితి జరగనుంది. మహాగణపతి దర్శించుకోవడానికి ప్రతి ఏడాది సుమారు 20 నుంచి 30 లక్షల మంది భక్తులు వస్తారు.

# అత్యవసరం అయితే తప్పా బయటికి రావొద్దు: మంత్రి పొన్నం



**తొలి అక్షరం/ హైదరాబాద్, జూన్ 17, :** 'అవసరమైతేనే బయటకు వెళ్లండని హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం కీలక సూచనలు చేశారు. నగరంలోని భారీ వర్షం కురుస్తోందని అన్నారు. మాదాపూర్, గచ్చిబౌలి, దుర్గం చెరువు, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్పేట్, పంజాగుట్ట, యూసు ఫ్గూడ, బేగంపేట్తో పాటు పలు చోట్ల వాన కురుస్తోందని తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్లో కురుస్తోన్న భారీ వర్షాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాజా పరిస్థితుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక సూచనలు చేశారు. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

# పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు : చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

చివరినాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి 4 సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారని వివరించారు. అన్నీ సవ్యంగా జరిగితేనే ప్రాజెక్టు పూర్తికి నాలుగేళ్లు పడుతుందని అధికారులు చెబుతున్నారు. నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలని భావించానని పేర్కొన్నారు. ఏజెన్సీని మార్చవద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. ఏజెన్సీని మారిస్తే ప్రాజెక్టుకు జవాబుదారీతనం ఉండదని చెప్పారు. ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేసు స్టడీ అని అన్నారు. రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా జరిగింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# ఏపీలో రైతులకు గుడ్‌న్యూస్ వినిపించిన చంద్రబాబు



**తొలి అక్షరం/అమరావతి,జూన్ 17:** ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నారా చంద్రబాబునాయుడు పాలనపై పూర్తిస్థాయిలో దృష్టిసారించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు.తాజాగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను సత్వరమే పరిష్కరించారు. మామిడి ధరలు పతనం కావడంతో ఈ విషయాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఆయన ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులకు టన్నుకు రూ.30వేల ధర నిర్ణయించారు.

### టన్ను మామిడికి రూ.30వేలు

ప్రస్తుతం ఎకరాకు రూ.19వేల నుంచి రూ.21వేల మధ్యలో ధర ఉంది. వేసవికాలంలో వీచిన ఈదురు గాలులకు, కురిసిన వర్షాలకు మామిడి నేలరాలింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సాగయ్యే మామిడిలో 90 శాతం తోతాపురి ఉంటుంది. వెంటనే వీరికి టన్నుకు రూ.30వేలు ఇచ్చేలా చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. పల్ప్ కంపెనీలు, వ్యాపారస్తులు, మామిడికాయ మండీల యాజమాన్యం ఈ ధర చెల్లించాలని, అంతకన్నా తక్కువ చెల్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెంచిన ధరలు ఇస్తున్నారా? లేదా? అనే విషయాన్ని పరిశీలించాలని, దీనిపై తనకు అప్‌డేట్ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. యాజమాన్యం అడ్డుకుంటోంది. తాజాగా ఈ విషయాన్ని పులివర్తి నాని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. జిల్లాలో మామిడి గుజ్జు పరిశ్రమలకు చెందిన యాజమాన్యం, మామిడి ర్యాంపు యజమానులు, మామిడికాయ మండీల యాజమాన్యం సిండికేట్ గా ఏర్పడి రైతులకు గిట్టుబాటు ధర రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. టన్నుకు రూ.30వేలు నిర్ణయించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తోతాపురి రకం సాధారణ స్థితిలో ఎకరాకు 8 నుంచి 10 టన్నుల దిగుబడినిస్తుంది. వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో దిగుబడి తగ్గింది. ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారం ఒక కంపెనీ మాత్రం టన్నుకు రూ.23వేలు చెల్లిస్తోంది.

# నీట్‌పై ఎన్‌డిఎ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం : కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 17 :** నీట్ యుజి ప్రవేశ పరీక్ష వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మరోసారి మండిపడ్డారు. లక్షలాది మంది విద్యార్థుల ను ప్రభావితం చేసే సున్నితమైన అంశాన్ని ఎన్‌డిఎ సర్కార్ పట్టిం చుకోవడం లేదని ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. పరిష్కరించాల్సిన ఇంత పెద్ద సమస్యను కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎందుకు కఠినంగా తిరస్కరించారని కెటిఆర్ అడిగా రు. నీట్ విషయంలో

# ఈనెల 21,22న జరిగే సిపిఎం మండల స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్17:** ఈనెల 21,22 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు.తిరుమలాయపాలెం మండలం కేంద్రం లో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 21,22 తేదీల్లో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో పాపాయిగూడెం, వెదుళ్ల చెరువు, పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెం,హైదర్ సాయి పేట,అజ్మీర తండా,జల్లేపల్లి గోల్ తండా, మేడిదపల్లి, సుబ్లేడ్, హస్నాబాద్,కాకరవాయి మండలం లో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ...సిపిఎం పార్టీ కార్యకర్తలకు రాజకీయ సిద్ధాంత అవగాహన కల్పించడం కోసం ప్రజల్లో ఉద్యమాన్ని విస్తరించడం కోసం అవగాహన కల్పించే ఉద్దేశంతో



రెండు రోజులపాటు మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యొక్క శిక్షణ తరగతుల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయ శిక్షణ తరగతుల్లో వర్తమాన రాజకీయాలు ను బోధించడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సరళీకర విధానాలు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ పార్టీ నిర్మాణం బుగ్గ పెట్టి సరళ ఎర్ర శ్రీనివాస్ కొమ్ము శ్రీను బోధిస్తారు.కావున కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు,రేపాకుల వెంకన్న,వెగనాటి వెంకట్రావు,సొంటి వెంకటేశ్వర్లు, పులకాని వెంకట నరసయ్య,నాగటి సురేష్,దాసరి మహేందర్,వశపొంగు వీరన్న,విజయ్,పాల్ రెడ్డి, బండారి సైదులు,మోర ఉపేందర్ రెడ్డి,మాచర్ల రాజశేఖర్,తంగెళ్ల రమేష్,బింగి రమేష్,అంగిరేకుల నరసయ్య,కొత్తపల్లి వెంకన్న,కోట ఉపేందర్ రెడ్డి,నెర్సుల వెంకటేష్,కొలిచలం స్వామి,వెంకన్న,దొడ్డ లింగస్వామి, దొండేటి నిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు.

---

# బిజేపి గ్రామ శాఖ అధ్యక్షుడు గుండెపోటుతో మృతి

**- నివాళులర్పించిన బిజేపి నాయకులు**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్17:** బిజేపి పార్టీ నాయకుడు గుండెపోటుతో అకాల మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోడపట్ల రామచంద్ర 40 ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు.బిజేపి పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కృషి చేశాడు.ఇటీవల జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాల్లో ఇంటింటి ప్రచార నిర్వహించి బిజేపి అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వచ్చేందుకు కృషి చేశారు.మృతుడు రామచంద్ర కు భార్య కృష్ణవేణి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.అందరితో ఎంతో స్నేహశీలుగా ఉంటూ అందరి మంచితనాన్ని సొంతం చేసుకున్నాడు.నిరుపేద కుటుంబంలో పుట్టి కుటుంబ పోషణ కోసం శుభకార్యాలకు వంట



పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు ఆయన అకాల మృతి చెందడం గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. రామచంద్ర మృతదేహంపై బిజేపి నాయకులు పుష్పగుచ్చ ఉంచి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్,మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్,ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, గుండా శ్రీనివాస్ రెడ్డి,మేక సంతోష్ రెడ్డి,దారమల్ల ఉపేందర్,నల్లగట్టు ఉపేందర్,బోడ పట్ల టియుడబ్ల్యూ జేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పుల శ్రీనివాస రావు,బోడపట్ల సతీష్,మేకల నాగరాజు,గ్రామ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకన్న,మాజీ సర్పంచ్ కూసు అప్పారావు తదితరులు నివాళులర్పించారు.

---

# అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనంకు నెక్కొండ వాసి

**- జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రవణ్ శాస్త్రికి ఆహ్వానం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవిఎఫ్ఎ ఆధ్వర్యంలో ఈనెల 23న న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ బూరుగుపల్లి శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందింది. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు అవకాశం దక్కింది. న్యూఢిల్లీ లోని ప్రఖ్యాత ఇంటర్నేషనల్ హోటల్ రాడిస న్ బ్లూ లో నిర్వహించనున్న ఈ సదస్సుకు దేశ, విదేశాల నుండి వేద జ్యోతిష పండితులు హాజరవుతున్నారు.ఆధునిక సమాజంలో ప్రజలకు ఎదురవుతున్న సవాళ్ల కు జ్యోతిష శాస్త్రం తమ పరిధిలో నూతన పరిష్కారాలు కనుగొనే దిశగా చర్చలు సాగనన్నాయి. హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006-08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ్ శాస్త్రి అప్పటినుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్ గా సేవలందిస్తున్నారు.వివాహ సమయం జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించారు. జాతక సమస్యలు-జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమెడీస్) అనే అంశంపై తర్ఫీదు పొందుతున్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ కుమార్ (శ్రవన్ శాస్త్రి) కి తెలంగాణ ప్రాంతం నుంచి ఢిల్లీ సదస్సుకు హాజరవుతున్న నలుగురిలో తనకు ఒక్కరిగా అవకాశం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తనకు ఈ అరుదైన అవకాశం కల్పించడంలో సహకరించిన నిర్వాహకులకు శనివారం శ్రవణ్ పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. న్యూఢిల్లీలో ఈనెల 21,22వ తేదీలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమ బృందం పాల్గొననున్నట్లు తెలిపారు.



---

# తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**- ఉత్సాహంగా పాల్గొన్న ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్17:**బక్రీద్ ఈద్-ఉల్ అధా పండుగను మహా ప్రవక్త ఇబ్రహీం అలహి సలామ్ తన కన్న కొడుకు ఇస్మాయిల్ సలామ్ ని అల్లాహ్ ఆజ్ఞతో తన కుమారుడ్ని ఖుర్బానీ (తన కొడుకును అల్లాహ్ కు సమర్పించడం) చేయడానికి సిద్ధపడుతాడు.ఆ జ్ఞాపకాలతో త్యాగానికి గుర్తుగా ఎప్పుడు ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకుంటారు.సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా తొర్రూర్ పట్టణ మండలంలోని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున వెంకటాపురం రోడ్డులోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మన దేశంలోని ప్రజలు సుఖంగా సంతోషంగా ఉండాలని అల్లాహ్ ను వేడుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండలం కో-ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, తొర్రూర్ మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎండి జలీల్ మజీద్ సదర్,కమిటీ సభ్యులు, మత పెద్దలు ఎండి హలీమ్,ఎండి మౌలానా పాషా, ఎండి యూసుఫ్,ఎండి గౌస్,ఎండి అస్రాఫ్ అలీ,షబ్బీర్ అలీ,ఎండి అమీర్,దస్తగిరి,యాకుబ్,వహీద్,ఎండి యాకూబ్ అలీ,మౌలానా,ఎండి మాలిక్,ముస్లిమ్ సోదరులు పాల్గొనడం జరిగింది.



# బడిబాట పరిశుభ్రతపై కళాబృందం ప్రదర్శన

**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్17:**ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో పరిసరాల పరిశుభ్రత,బడిబాట సీజనల్ వ్యాధులపై తెలంగాణ సాంస్కృతిక కళాబృందం మేరుగు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఆటపాట ప్రదర్శన నిర్వహించారు.జిల్లా కలెక్టర్,జిల్లా సమాచార శాఖ డిపి ఆర్ఓ ఆదేశాల మేరకు ఆట పాట ప్రదర్శన నిర్వహించామని రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్,గిద్దె రాంనర్సయ్య, కొలిశెట్టి సత్యనారాయణ,దర్శనం యుగంధర్,ఆరేపల్లి నరేష్,డప్పు యుగేందర్,కీర్తి,రాజ్యలక్ష్మి,రోజ,బక్కి యాదయ్య,బోడ రమేష్,మునుకుంట్ల ఐలేష్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు





**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్17:**ముస్లింల ప్రముఖ పండుగల్లో రెండవ అతిపెద్ద పండుగ బక్రీద్ ను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నర్సింహులపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు.అలాయ్,బలాయి తీసుకున్నారు.ఈ సందర్భంగా ముస్లింల పెద్దలు మౌలానా సాబ్ మాట్లాడుతూ...పవిత్ర త్యాగానికి ప్రతిరూపమైన దైవ ప్రవక్త హజరత్ ఇబ్రహీం అల్లాహ్ ప్రసన్నం కోసం చేసిన మహోన్నత త్యాగాన్ని బక్రీద్ సందర్భంగా ముస్లింలు జరుపుకుంటారని అన్నారు.ఇస్లాం మతంలో రంజాన్ తర్వాత అంత ప్రాముఖ్యత ఉన్న పండుగ ఈదుల్ జుహీ (బక్రీద్) దీనినే త్యాగాల పండుగ అని కూడా అంటారని అన్నారు.మన దేశంలోని ప్రజలు సుఖంగా సంతోషంగా ఉండాలని అల్లాహ్ ను వేడుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింల మత పెద్దలు తదితరులు ఉన్నారు.

# త్యాగానికి ప్రాముఖ్యత ఇచ్చి సాటి మనిషికి సహాయ పడే మనసు అలవర్చుకోవాలి

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ**

**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, జూన్17:** స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి ప్రతి వ్యక్తి త్యాగానికి ప్రాముఖ్యత ఇచ్చి సాటి మనిషికి సహాయం చేసే మనసు అలమరుచుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ అన్నారు.మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మనసుల్లో స్వార్థం ద్వేషం విడనాడి సాటి మనిషికి సహాయపడే మనసు అలవర్చుకోవాలని ఆయన కోరారు.హిందూ ముస్లింలు స్నేహపురకంగా ఉంటూ మనసుల మధ్య త్యాగరీతిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. బక్రీద్ పండుగ ఉద్దేశం బక్రీద్ సారాంశం.హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగను జరుపుకుంటారన్నారు.త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగ స్ఫూర్తిగా సమైక్యతను,సమానత్వాన్ని సాధిద్దాం అన్నారు. ముస్లిం సోదరులు షేక్ జానీ,జైల లాలు షేక్,సలీం, నజీర్, మసూద్,మహబూబ్ పాషా, యాకోబ్ పాషా,నాగుల మేర,ఆఫ్రిద్,రషీద్,జోన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మంత్రి సీతక్క



**తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్17:** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, దంతాలపల్లి మండల కాంగ్రెస్ మహిళా నాయకురాలు కోరబోయిన గీర్వాణి జన్మదిన వేడుకలను దంతాలపల్లి మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ లు పాల్గొని కేక్ కట్ చేసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.తొలిసారి మండలానికి విచ్చేసిన మంత్రి సీతక్క,ఎంపీ పోరిక బలరాం నాయకులను మండల నాయకులు కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్,నూకల శ్రీ రంగారెడ్డి,రామ్ లాల్, లింగారెడ్డి,గురుపాల్ రెడ్డి,బాలాజీ,కొమ్మినేని సతీష్,నవీన్ రెడ్డి,సంపేట రాము గౌడ్,కొమ్మినేని రవీందర్,తండా చిన్న రాములు,నెమ్మది యాకయ్య,వెంకట్ రెడ్డి,పడీదం లింగన్న, శ్రీనివాసరెడ్డి,ధర్మారపు వెంకన్న,దుండి వెంకటేశ్వర్లు,ఏరుకొండ యాకయ్య,సహదేవ్,జానీ పాషా,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు అహర్నిశలు పని చేస్తారు



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్17:** పోలీస్ స్టేషన్ కు పుట్టెడు కష్టంతో న్యాయం చేయమని వచ్చిన వారికీ న్యాయం తో పాటు ప్రేమగా అక్కున చేర్చుకొని మేమున్నామంటూ ధైర్యం నింపి భరోసా కల్పించడం లో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ముందుంటారు.అందుకు ఉదాహరణ సోమవారం నర్సింహుళపేట పోలీస్ స్టేషన్ లో జగిరిన ఈ సంఘటన శాంతి భద్రతలు పరిరక్షించి ప్రజలకు సేవ చేయడమే కాదు ప్రేమగా అక్కున చేర్చుకొని గాయపడిన శరీరానికి ప్రధమ చికిత్స చేయడం కూడా తెలుసు అని నిరూపించిన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పోలీసు స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణ వస్రం తండా గ్రామం, నర్సింహులపేట మండలం అనే వ్యక్తి తన పొలం హద్దు విషయం లో ఒక వ్యక్తితో గొడవ జరిగి కాలు కి గాయమై నర్సింహులపేట పోలీస్ స్టేషన్ కు న్యాయం చేయమని ఫిర్యాదు ఇవ్వడానికి రాగ కాలుకి గాయం అయ్యి రక్తస్రవం అవుతున్నది గమనించిన హెడ్ కాన్స్టేబుల్ కృష్ణ పోలీస్ స్టేషన్ లో అందుబాటులో ఉన్న మెడికల్ కిట్ నుండి గయానికి కావాల్సినవి తీసి బాధితునికి వెంటనే ప్రధమ చికిత్స చేసి ఫిర్యాదు స్వీకరించి ధైర్యం చెప్పి హాస్పిటల్ కు పంపించడం జరిగింది. కృష్ణ చేసిన పనిని చూసి నర్సింహులపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది,ఎస్సై సత్తిష్ మండల ప్రజలు అభినందించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## - టీవైజేఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పస్తం సైదులు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్17:** మాజీ ప్రధాని భారతరత్న దివంగత పీవీ నరసింహారావు తనయుడు పీవీ ప్రభాకర్ రావు,టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సీనియర్ జర్నిస్టుల్ డాక్టర్.తనుగుల జితేందర్ రావు లతో సోమవారంహైదరాబాద్ లోని స్థానిక కార్యాలయంలో జర్నలిస్టు ల సమస్యల పై టీవైజేఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పస్తం సైదులు(సీనియర్ జర్నిస్టు) చర్చించారు.



# ప్రారంభం కానీ జల్లి అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు

**- అధికారుల నిర్లక్ష్యం తో ప్రారంభం కానీ పనులు**
**- వానకాలం అటుగా నడవాలి అంటే ప్రజలకి నరకప్రాయంగా ఉంటుంది - మాజీ ఎంపీపీ జక్కా అశోక్**

**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూన్17:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని జల్లి గ్రామంలోని బతుకమ్మను ఆడే మార్గము సరియైనది గా లేక మహిళలు ప్రతి సంవత్సరం బతుకమ్మ ఆడడం కోసం వెళ్తుంటే రోడ్లు బురదమయమై ఇబ్బంది పడుతూ ఉండేవారు.అదేవిధంగా అదే రోడ్డు మార్గంలో హిందూ స్మశాన వాటిక ముస్లింల కబరిస్తాన్ కూడా ఉంది. అయితే ప్రతి ఏడు బతుకమ్మ సమయంలో మహిళలు, బతుకమ్మలని తీసుకువెళ్లాలన్నా లేదా ఎవరైనా చనిపోయినప్పుడు స్మశాన వాటికకు శవాన్ని మోసుక వెళ్లాలన్నా వర్షాకాలంలో రోడ్డు బురదమయమై గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయాన్ని అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దృష్టికి మాజీ ఎంపీపీ జక్కా



అశోక్ ద్వారా వెల్లడించడంతో ఆయన స్పందించి పిఆర్ ప్రధాన రోడ్డు నుంచి బతుకమ్మ ఆట స్థలం వరకు 2023-24 ఆర్థిక సంవత్సర ఎఫ్డిఆర్ నిధుల నుంచి 50 లక్షల రూపాయల నిధులను మంజూరు గత సంవత్సరం అక్టోబర్ లో నిధులు మంజూరు చేయించారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంకా పనులు ప్రారంభం కాలేదు.కాంట్రాక్టు చేజిక్కించుకున్న ఎంఎంఎల్ గౌతమ్ కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్ను అడుగగా అక్టోబర్ 9న 2023వ సంవత్సరంలో అగ్రిమెంట్ జరిగిందని ఎలక్షన్ కోడ్ కారణంగా పనులు పూర్తి చేయలేకపోయామని ఆయన తెలియజేశారు అని అన్నారు.ఆ తర్వాత నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో ఆ రోడ్డు నిర్మాణ పనులు ఆదిలోనే ఆగిపోయాయని మాజీ ఎంపీపీ జక్కా అశోక్ తెలియజేశారు.కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన అమ్మపురం గ్రామానికి చెందిన యువకుడు

**- కిన్నెర నరేందర్ ను ఘనంగా సన్మానించిన గ్రామ పెద్దలు**

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్17:** దేశాన్ని కంటికి రెప్పలా కాపాడటంలో ఆర్మీ జవాన్ల పాత్ర కీలకమని ఎంపిటిసి ముద్దం విక్రమ్ రెడ్డి మాజీ సర్పంచ్ కడెం యాకయ్యలు తెలిపారు.తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బేడ బుడగ కులస్తుడైన కిన్నెర (ఇస్లాంపూర్) యాకయ్య కుమారుడు కిన్నెర నరేందర్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా సోమవారం అమ్మాపురం గ్రామంలో బిజేపి సంక్షేమ సంఘం బిజేపి హిందూ సేవా సమితి సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో బేడ(బుడగ)జంగాల కమిటీ హాల్ లో పూలమాల శాలువలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి,మాజీ సర్పంచ్ కడెం యాకయ్య లు మాట్లాడుతూ..నిరుపేద బేడ(బుడగ)జంగాల కుటుంబంలో పుట్టి దేశం కోసం సేవ చేసేందుకు ఆర్మీ ఉద్యోగం సాధించడం గర్వకారణమన్నారు.దేశ సరిహద్దులను కాపాడటంలో శత్రుదేశాల దాడుల నుంచి దేశాన్ని కంటికి రెప్పలా కాపాడటంలో ఆర్మీ జవాన్ల పాత్ర ఎనలేనిదని తెలిపారు.దేశ రక్షణకు సంబంధించిన ఆర్మీ ఉద్యోగానికి నిరుపేద బేడ(బుడగ) జంగాల సామాజిక వర్గ యువకుడు ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు.దేశానికి తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా ఉద్యోగం సాధించిన నరేందర్ ను స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు సినీ నటుడు కిన్నెర యాదగిరి,శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి,ముద్దం వీరారెడ్డి,కిన్నెర తులసి రామ్,గంధం వెంకన్న,కడెం వెంకటేశ్వర్లు, కళ్యాణి సైదులు,గంధం శ్రీరాములు, సిరిపాటి రాందాస్,కడెం



రమేష్,చార్ల శంకరి,కిన్నెర శివాజీ,సిరిపాటి వెంకటేష్,సిరిపాటి విశాల్,కళ్యాణి శ్రీనివాస్,కిన్నెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్‌గా పోస్టాఫీసు సిబ్బంది

**- పెన్షన్ పంపిణీలో భారీ అక్రమాలు**
**- మండల వ్యాప్తంగా రూ.16 ఇవ్వని వైనం**
**- ఉపాధి హామీ కూలి డబ్బులు చెల్లింపులో అవకతవలు**
**- సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**


**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్17:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే పోస్టాఫీసులు అంటే నమ్మకానికి.. నిజాయితీకి..భద్రతకు మారుపేరు. ముఖ్యంగా బ్యాంకులు లేని పల్లెల్లో ప్రజల సొమ్ముకు ఇవే ఖజానాలు.కార్యాలయ పరపతిని కవచంగా మలుచుకుని పోస్టాఫీసు సిబ్బంది అనేక అక్రమలకు పాల్పడుతున్న సంఘటన నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామాలలో చోటు చేసుకుంటుంది.ఇటీవల మండలంలోని కొములవంచ గ్రామంలో పదుల సంఖ్యలో లబ్ధిదారులకు



డబ్బులు అవుకుతాకులు జరిగినట్లు పోస్టల్ అధికారులు గుర్తించారు.మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలలో పోస్టల్ సిబ్బంది పెన్షన్లకు పంపిణీలో బారి అవకతవకలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.2016, 3016 పెన్షన్ కు గాను పైన మిగిలిన రూ.16 ఇవ్వడం లేదని పెన్షన్ బాధితులు ఆరోపిస్తున్నారు.ఇవే కాకుండా ఉపాధి హామీ పనుల డబ్బులు చెల్లింపులో పోస్టల్ సిబ్బంది పై చిల్లర ఇవ్వడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.పోస్టల్ పథకాలు,సేవింగ్ ఖాతాదారులు,పలు పోస్టల్ పాస్ పుస్తకాలు,వివిధ బ్యాంకుల కార్డులు,ఇతర లైసెన్సులు సకాలంలో అందజేయడంలో గ్రామ పోస్ట్ సిబ్బంది విఫలమవుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రతి గ్రామంలో ఉన్న పోస్టల్ ఆఫీస్ పై నిరంతరం నిఘా పెట్టి అవకతవకలకు పాల్పడుతున్న పోస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యేక డీడీ సమయంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఛేదించారు

**- ఒకే రోజులో పట్టుపడిన 349 మంది నేరస్థులు**



**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్17:** ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సిటిపి ఒకే రోజు 349 మందికి పైగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ జూన్ 15 సాయంత్రం 6.30 నుండి అర్ధరాత్రి 2గంటల వరకు వివిధ ప్రాంతాలలో పట్టుకున్నారు.సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, సిటిపి ప్రకారం,మాదాపూర్‌లో అత్యధిక నేరస్థులు ఉన్నారు.74 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. డీయూఐ తనిఖీల్లో మొత్తం 253 ద్విచక్ర వాహనాలు,16 మూడు చక్రాల వాహనాలు,74నాలుగు చక్రాల వాహనాలు,6 భారీ వాహనాల డ్రైవర్లు పట్టుబడ్డారు.సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్,డిజోయెల్ డేవిస్, ఐపీఎస్‌లు మాట్లాడుతూ.... సైబరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు,మరణాలకు మద్యం తాగి వాహనాలు నడపడం అనధికారిక డ్రైవింగ్ ప్రధాన కారణాలుగా ఉన్నాయని అన్నారు.మేము అలాంటి ఉల్లంఘన దారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్న నేపథ్యంలో పోలీసులు అలాంటి డ్రైవర్లపై కఠినంగా వ్యవహరించడం ప్రారంభించారని తెలిపారు. ముఖ్యం గా మద్యం మత్తులో ప్రాణాంతకమైన ప్రమాదాలకు కారణమైన వారిపై భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 304 పార్ట్ 2 - ప్రకారం హత్యా నేరం కాకుండా నేరపూరిత నరహత్య కింద అభియోగాలు మోపారు. దీని ఫలితంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు.అదనంగా మద్యం తాగి వాహనా లు నడిపేవారిని ఉద్దేశపూర్వకంగా అనుమతించే లేదా వారితో పాటు వెళ్లేవ్యక్తులుకూడానేరాలకు సహకరించినందుకు విచారిస్తున్నారు.



# 21న వరల్డ్ యోగ డే

### - శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో








**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్17:** ఆధాలాత్ హన్మకొండలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వికాస తరంగిని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వీటి శాఖ వివిధ డివిజన్ స్థాయి వీటి సభ్యుల సమావేశం సుమారు 300 సభ్యులతో ఏర్పాటు జరిగినది. ఈ సందర్భంగా శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగ దినోత్సవం ఈ నెల 21న వరంగల్ సికేఎం కళాశాల ప్రాంగణంలో జరిగే యోగా దినోత్సవంలో మన అదృష్టం ఆహ్వానం మేరకు విశిష్ట అతదిగా శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య త్రిదండి చిన శ్రీమన్నారాయణ జీయర్ స్వామి వారు ప్రత్యక్ష పర్యవేక్షణలో అనుగ్రహ భాషణం యోగాసానాలు సభనుద్దేశించి సుమారు 2 గంటలపాటు కార్యక్రమం జరుగుతుందని.ఈ యోగ వేడుకలకు పది వేల మంది యోగసనాల్లో పాల్గొనభోతున్నారు.కావున ఇట్టి అద్భుతమైనా మహోత్తర కార్యక్రమానికి క్రమశిక్షనతో సేవకై వాలంటీర్ల సమావేశం ఏర్పాటు సన్నధం కావాలని చెప్పారు.కావున వికాస తరంగిని చీఫ్ కో ఆర్డినేటర్స్ సమ న్వయ కర్తలు వైట్ డ్రెస్ కోడ్ తో రావాలని ఎవరి బాధ్యతలు వారు విధిగా నిర్వ ర్తించాలని చెప్పారు. ఈ సందర్భంగా నర్సంపేట విటి శాఖ నుండి దాస్యం రంగనాధ స్వామి మాట్లాడుతూ...మా వీటి శాఖ తరపున 30 మంది వాలంటీర్లు అందులో 20 మంది మహిళలు వాలెంటీర్స్ గా పాల్గొంట్టామని చెప్పడం జరిగింది.ఈ వేడుకల్లో చివరగా స్వామి వారినుండి సమస్త ప్రజానీకానికి మంగళషాష నాలు ఉంటాయాని తెలిపారు.కావున అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చెయ్యాలని ఒక ప్రకటనలో శ్రీ రాధాకృష్ణ తెలిపారు.

# వాసవి క్లబ్ సేవలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు

### - వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ శ్రీనివాస





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్17:** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు చేస్తున్న సేవలు ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ ట్రెజరర్ శ్రీనాథ్ శ్రీనివాస్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో డాన్ టు డస్క్ సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు నిర్వహించిన సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు మొదట వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 20 కుర్చీల ను ఆలయానికి వితరణ చేపట్టారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గాంధీ విగ్రహ ఆవిష్కరణ.వీధి వ్యాపారులకు పదిమందికి గొడుగుల వితరణ చిరు వ్యాపారులకు 5 గురికీ తోపుడుబండ్ల వితరణ పోలీసులకు టవల్స్,మాస్కులు పంపిణీ.10 మంది వృద్ధులకు చేతి కర్రల పంపిణీ తాము మరణించిన అనంతరం ఆర్గాన్ డొనేట్ చేసేవారి నుండి పత్రాల సేకరణ.గోశాలలో దానవీతరణ ప్రభుత్వ పాఠశాలలకు వాటర్ ట్యాంక్ లో వితరణ సేవ కార్యక్రమాలు చేపట్టారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఆర్యవైశ్యులు సేవే పరమావధిగా సేవ చేయడం అభినందన ఏమని కొనియాడారు ఈ ప్రాంతంలో ఉండే వారికి స్థానికులు సేవ చేస్తే ఎంతో గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు సేవ చేయడం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ ఉమ్మడవెల్లి నారాయణ కే సి ఎఫ్ గోల్డెన్ రీజియన్ చైర్ పర్సన్. పొద్దుటూరి గౌరీ శంకర్. వాసవి క్లబ్ తొర్రూరు అధ్యక్షులు బిజ్జల అనిల్ కుమార్,కార్యదర్శి చౌడవరపు రాము కోశాధికారి వల్లపు మధు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు దారం గాయత్రి. వాసవి సరస్వతి క్లబ్ అధ్యక్షుడు మచ్చ సోమయ్య. వాసవి సిల్వర్ స్టార్ అధ్యక్షులు మచ్చ సురేష్. వాసవి చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు సాయి తేజ. వాసవి క్లబుల్స్ అధ్యక్షులు లింగమూర్తి. క్లబ్ సభ్యులు. రామ్మూర్తి. చిదురాల రవి చిదర మహేష్ ఉమ్మడి రాంబాబు మంచినీళ్ళ నవీన్. అఖిల్ నిఖిల్ వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను మంత్రి దుద్దిల్ల ఆదుకోవాలి...

### - బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి

**తొలి అక్షరం/కాటారం,జూన్17:** మహాదేవపూర్ మండలం బీరసాగర్ గ్రామానికి చెందిన జైన మధునయ్య నిన్న రాత్రి ఉట్లపల్లికి వెళ్లి వస్తున్న క్రమంలో అడ్డగోలుగా జీరో ఇసుక రవాణా చేస్తున్న క్రమంలో లారీ ఢీ కొట్టి అక్కడికక్కడే మరణించారని భార తీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి అన్నారు. ఈ ఘటనకు కారణమైన పూసుకుపల్లి క్వారీ నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యత పూర్తిగా మన ప్రాంత శాసనసభ్యులు, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బాధ్యత వహించాలనీ చల్ల అన్నారు. ఎన్నికల ముందు అక్రమంగా సాండ్ మాఫియా జరుగుతుందని, మా ప్రభుత్వం వచ్చాక ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిషేధిస్తామని ఉచిత హామీలు ఇచ్చి అధికారంలోకీ వచ్చిన శ్రీధర్ బాబు, మీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అక్రమ రవాణలకు అడ్డాగా మారిందనీ చల్ల నారాయణ రెడ్డి ఆరోపించారు. మంథని, కాళేశ్వరం, మహాదేవపూర్, కాటారం ప్రాంత జనాలను మభ్యపెట్టి, ఆశచూపి అధికారంలోకి వచ్చాక కనీసం ప్రజలను పట్టించుకున్న నాదుడే లేడనీ విమర్శించారు. నీ సొంత నియోజకవర్గం నీ మిత్రులు, బంధువుల కన్ను సన్నలలో అధికారులను బెదిరిస్తూ, అక్రమ వ్యవహారం నడిపిస్తున్నారనీ అన్నారు. ఈ రోజు ఆక్సిడెంట్ లో మరణిం చిన జైన మధునయ్య కుటుంబానికి టీ ఎస్ ఎం డి సీ తరుపు న, మీ కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున మృతుని కుటుంబానికి 20 లక్షల రూపాయలను ఎక్సగ్రేషియా ఇవ్వాలని బీజేపీ పార్టీ తరుపున మేము డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రోజు 500వందల లారీలలో కనీసం 200 లారీలకు పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారనీ ఆరోపించారు. ఇక్కడ పీ ఓ గా విధులు నిర్వహిస్తున్న పీ ఓ తారక్ మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి బీజేపీ పక్షాన తోడుగా ఉంటాం, కొట్లాడుతామని స్పష్టం చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ చాగర్ల రవీందర్, కొక్కు శ్రీనివాస్, ఐలయ్య యాదవ్, మనోజ్, జనగాం పోశం, రాకేష్, జోగేష్, సుమన్ బీజేపీ నాయకులు ఉన్నారు.

# మెదక్ ఎంపీ రఘునందన్తో భేటీ అయిన సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్17:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి టీస్పీస్సి పై పలు కీలక అంశాలు ఎమ్మెల్యే రఘునందన్ తో చర్చించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగుల సంక్షేమ అభివృద్ధి కోసం నిరుద్యోగుల వెంట ఉండి ప్రభుత్వాన్ని ప్రశ్నించి తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేకూరుస్తానని మెదక్ ఎంపీ రఘునందన్ మాటిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి జాబ్ క్యాలెండర్ పై పలు అంశాలు చర్చించడం జరిగింది.అలాగే గ్రూప్-2,3 పోస్టుల పెంపకంపై వారు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తారని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజికవేత్త తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ మహిళల గురించి పోరాడుతున్నటువంటి లీడర్ మిత్రతర ఇతర వ్యక్తులు పాల్గొన్నారు.

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్..

### - చిన్నపాక శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కల్లెడ



**తొలి అక్షరం/పర్వతగిరి, జూన్ 17 :** ఈరోజు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు, పర్వతగిరి మండల, కల్లెడ గ్రామ ప్రజలకు చిన్నపాక శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కల్లెడ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బాంబులగడ్డ(సీఆర్ నగర్) పర్వతగిరి మండలం కల్లెడ లోని ఈద్గాలల్లో ముస్లిం మహమ్మద్ యాకుబ్ అలీ కుమారులు, యం.డి.యునుస్ అలీ, యం.డి. మాషుక్ అలీ, యం. డి. వాయిద్ అలీ. యం. డి. ముస్తాఫ్ అలీ. యం. డి జియా అలీ, యం. డి జావీద్ అలీ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ వేడుకలల్లో ముఖ్య అతిథిగా చిన్నపాక శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కల్లెడ పాల్గొన్నారు. అనంతరం చిన్నపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతీ ఒక్కరూ నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుంద న్నారు. మనకు ఉన్న దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని సూచించారు. అనంతరం పలువురు ముస్లిం సోదరులు చిన్నపాక శ్రీనివాస్ ను ఆలింగనం చేసుకున్నారు. అనంతరం సాయంత్రం గ్రామ ప్రజలందరికి మహా అన్నదానం కార్యక్రమం జరిపించారు.షీర్ ఖుర్మా(సేమియాలు) రుచి చూసి, బాగుందని గ్రామ ప్రజలు కితాబిచ్చారు.

# మేడారంలో ప్లాస్టిక్ నిషేధం

**తొలి అక్షరం/తాడ్వాయి, జూన్ 17 :** ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ సన్నిధిలో ప్లాస్టిక్‌ను నిషేధించినట్టు పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను వినియోగించవద్దని, భూమిలో సులభంగా కలిసిపోయి పర్యావరణానికి ఎలాంటి హాని చేయని బయోడిగ్రేడిబుల్ సంచులను వాడాలని దుకాణాల యజమానులకు సూచించారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులకు కూడా అవగాహన కల్పించారు. సోమవారం మేడా రం జాతర పరిసరాల్లోని దుకాణాల్లో ఉన్న ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను సమ్మక్క-సారలమ్మ పూజారులు, అభ్యుదయ యువజన సంఘం సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. మరోసారి వ్యాపారులు ప్లాస్టిక్ వినియోగిస్తే కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు.



## సీతా కళ్యాణ వైభోగమే చిత్రయూనిట్‌కు తెలంగాణ సీఎం అభినందన



రెగ్యులర్ మాస్ మసాలా కమర్షియల్ అంశాలే కాకుండా మన నేటివిటీని, మన ఆచార సంప్రదాయాల్ని చూపించే చిత్రాలు ఇప్పుడు ఎక్కువగా రావడం లేదు. కానీ మన ఆచార, సంప్రదాయాలు, మన సంస్కృతిని చాటేలా, మన ఇతిహాసగాథలైన రామాయణం నుంచి ప్రేరణపొంది 'సీతా కళ్యాణ వైభోగమే' అనే సినిమాను సతీష్ పరమవేద తెరకెక్కించారు.సుమన్ తేజ్, గరీమ చౌహాన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై రాచాల యుగంధర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వదిలిన పాటలు, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ చిత్రం జూన్ 21న భారీ ఎత్తున విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణ సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారి వద్దకు చిత్రయూనిట్ వెళ్లింది.సీఎం రేవంత్ రెడ్డి గారికి చిత్ర టీజర్, ట్రైలర్‌ను చూపించారు. సీతా కళ్యాణ వైభోగమే ట్రైలర్‌ను వీక్షించిన ముఖ్యమంత్రివర్యులు చిత్రయూనిట్‌ను ప్రత్యేకంగా నిర్మాతను అభినందించారు. ట్రైలర్ మరియు పాటలు చాలా బాగున్నాయని సినిమా పెద్ద హిట్ అవ్వాలని, యూనిట్‌కు మంచి పేరు రావాలని అన్నారు. జూన్ 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, నిర్మాత రాచాల యుగంధర్, డైరెక్టర్ సతీష్, నీరూస్ ప్రతినిధి అసీమ్, నటీనటులు సుమన్ తేజ్, గరీమ చౌహాన్, గగన్ విహారి కెమెరామెన్ పరశురామ్ తదితరులు ఉన్నారు.

# ఇన్నాళ్లకి విడాకులపై క్లారిటీ ఇచ్చిన రేణూ దేశాయ్..





ఒకప్పుడు హీరోయిన్‌గా సత్తా చాటిన రేణూ దేశాయ్ ఇప్పుడు సినిమాలకి కాస్త బ్రేక్ ఇచ్చింది. ఆ మధ్య రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు మూవీలో కీలక పాత్ర పోషించి మెప్పించింది.ఇక ఆ తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రేణూ దేశాయ్ సోషల్ మీడియాలో ఎప్పుడు ఏ పోస్ట్ పెట్టినా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌లో కొంత మంది చేసే కామెంట్లు చాలా వింతగా ఉంటాయి. పదే పదే రేణూ దేశాయ్‌ని వేధించేలానే ఆ కామెంట్లు కనిపిస్తుంటాయి.**టార్చర్ చేయొద్దు..** రీసెంట్‌గా రేణూ దేశాయ్ తన ఇంట్లో జరిపిన పండుగ, హోమం గురించి చెప్పింది. తానే తన చేతుల్తో ప్రసాదం చేశానని, ఇలా ప్రత్యేక పూజలు చేసినప్పుడు తన చేత్తో ప్రసాదం చేయడం అంటే ఎంతో ఇష్టమని రేణూ దేశాయ్ చెప్పుకొచ్చింది. ఇలా తన గురించి ఏదో చెబుతూ వేసిన పోస్ట్ మీద కూడా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసందర్భం, అనవసరమైన కామెంట్లు చేస్తూ వచ్చారు. ఓ నెటిజన్ రేణూ దేశాయ్ గురించి మాట్లాడుతూ.. వదిన గారు మీరు కొన్ని ఇయర్స్ ఓపిక పట్టుంటే బాగుండేది.. ఒక దేవుడ్ని పెళ్లి చేసుకుని ఆయన అంతరంగం తెలియకుండా వెళ్లిపోయారు.. కానీ ఈ రోజు ఆయన విలువ మీకు తెలిసింది.. ఏది ఏమైనా విధి అంతా డిసైడ్ చేస్తుంది.. ఈ రోజు పిల్లలు అన్నయ్యతో ఉన్నారు చాలు వదిన.. మేం మిమ్మల్ని మిస్ అవుతున్నాం వదిన అని ఓ ఫ్యాన్ కామెంట్ పెట్టారు.ఇన్నాళ్లకి విడాకులపై క్లారిటీ ఇచ్చిన రేణూ దేశాయ్.. అసలు విషయం బయటపెట్టడంతో..దానికి రేణూ దేశాయ్.. స్ట్రాంగ్ రిప్లై ఇచ్చింది. మీకు కొంచెమైనా బుద్ధి ఉంటే ఇలా అనేవారు కాదు.. ఆయన వదిలేసి ఇంకో పెళ్లి చేసుకున్నారు.. నేను కాదు. దయచేసి నన్ను ఇంకా టార్చర్ చేయద్దు ఇలాంటి కామెంట్స్ పెట్టి.. అని దండం పెట్టేశారు. సూపర్ అమ్మ మీరు.. అన్న దగ్గర లేక పోయినా బాగా పూజలు చేస్తున్నారు అని ఇంకో మహానుభావుడు కామెం ట్ చేశాడు. ఆ కామెంట్‌కు రేణూ దేశాయ్ ఫైర్ అయ్యారు. అన్న దగ్గర లేకపో యినా? అంటే అర్థం ఏంటి?.. నాకు నా సొంత లైఫ్ ఉండదా?.. మీరు ఇలాంటి కామెంట్లు పెట్టి నన్ను బాదపెడుతున్నారు అని రేణూ దేశాయ్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇక కొద్ది రోజులుగా రేణూ పిల్లలు అకీరా, ఆద్య పవన్ కళ్యాణ్‌తోనే ఉన్న విషయం తెలిసిందే.

## 'పుష్ప 2' వాయిదా.. కొత్త రిలీజ్ డేట్ ప్రకటించిన టీమ్




**ఇంటర్నెట్ డెస్క్:** సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పుష్ప 2'విడుదల వాయిదా పడింది. ఆగస్టు 15న రిలీజ్ చేయాల్సిన ఈ సినిమాని డిసెంబరు 6న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ సోమవారం ప్రకటించారు.ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "పుష్ప 1' ఘన విజయాన్ని దృష్టిలో పెట్టుకుని 'పుష్ప 2'ని మరింత శ్రద్ధతో తెరకెక్కిస్తున్నాం. నిర్విరామంగా పనిచేస్తున్నా ఇంకా చిత్రీకరణ మిగిలి ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌కూ సమయం పడుతుంది. అందుకే ఆగస్టు 15న సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. ఎన్నో చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నాం. మంచి క్వాలిటీతో చిత్రాన్ని మీకు అందించాలన్నదే మా లక్ష్యం" అని నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పేర్కొంది.అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. రష్మిక హీరోయిన్. పార్ట్ 1 బ్లాక్ బస్టర్ కావడంతో పార్ట్ 2పై తొలి నుంచే ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన ప్రచార చిత్రాలు వాటిని రెట్టింపు చేశాయి. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. గ్రామీణ నేపథ్యంలో సాగే సన్నివేశాలతోపాటు కొన్ని కీలక సీన్లను తెరకెక్కిస్తున్నారు. తొలి భాగం వచ్చిన (2021 డిసెంబరు 17) మూడేళ్లకు రెండో భాగం రానుండటం గమనార్హం.

## వెంకటేశ్ సినిమా కోసం వైజాగ్‌లో అనిల్ రావిపూడి.. !



టాలీవుడ్‌లో కామిక్ టైమింగ్ ఉన్న యువ దర్శకుల్లో ఒకరు అనిల్ రావిపూడి ..స్టైలిష్ కామింగ్ టైమింగ్‌తో వినోదాన్ని పంచే యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు వెంకటేశ్. ఈ ఇద్దరి క్రేజీ కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఎఫ్2, ఎఫ్ 3 సినిమాలతో అలరించిన ఈ ఇద్దరు మరో సినిమాతో అందరినీ కడుపుబ్బా నవ్వించేందుకు రెడీ అవుతున్నారంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తుంది. వెంకీ సినిమా కోసం స్క్రిప్ట్ వర్క్‌ను పూర్తి చేశాడట అనిల్ రావిపూడి. లేటెస్ట్ టాక్ ప్రకారం ఈ డైరెక్టర్ ప్రస్తుతం వెంకీ కొత్త ప్రాజెక్ట్ కోసం వైజాగ్‌లో డైలాగ్స్ రాసే పనిలో ఉన్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త షికారు చేస్తోంది. అనిల్ రావిపూడి ట్రేడ్ మార్క్ కామెడీతో కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతుందని తెలుస్తుండగా.. 2025 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఇదే నిజమైతే వెంకీ మామ అభిమానులకు మాత్రం శుభవార్తే అని చెప్పాలి. మరి రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఏదైనా ప్రకటన వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.వెంకటేశ్ ప్రస్తుతం రానా నాయుడు సీజన్ 2లో నటిస్తున్నాడు. రానా దగ్గుబాటితో కలిసి నటించిన రానా నాయుడు ఫస్ట్ సీజన్‌కు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. అడల్ట్ కంటెంట్‌తో అభ్యంతర సంభాషణలతో సాగే ఫస్ట్ సీజన్‌పై ట్రోల్స్ కూడా వచ్చాయి. మరి సెకండ్ సీజన్ ఎలా ఉండబోతుందన్నది ఆసక్తి నెలకొంది.

## నటి అవికా గోర్‌కు బాడీగార్డ్ లైంగిక వేధింపు

**ముంబై:** నటి అవికా గోర్ 2008లో 'బాలికా వధు' టివి షోతో పేరుతెచ్చుకుంది. తన చిన్నతనంలో మంచి, చెడు అనుభవాలు తాను చవిచూశానని ఆమె ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. హటర్ ఫ్లయ్ డాట్ కామ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అనేక విషయాలు తెలిపింది.ఇంటర్వ్యూలో 'మీరెప్పుడైన టీజింగ్ కు గురయ్యారా?' అని ప్రశ్నించినప్పుడు, 'కజఖ్ స్థాన్ లో అలాంటివి చాలానే జరిగాయి. నా చుట్టూ ఎప్పుడూ బాడీగార్డులు ఉండేవారు. అయినా ఒకరు నాతో చాలా స్మార్ట్ గా వ్యవహరించారు. ఓ ఈవెంట్ లో నేను స్టేజి మీదకు వెళుతున్నప్పుడు నన్ను ఎవరో తాకారు. కానీ నేను వెనక్కి తిరిగి చూసినప్పుడు నా బాడీ గార్డ్ తప్ప ఎవరూ కనిపించలేదు. నన్ను రక్షించే బాడీగార్డే అలా చేశాడు' అని చెప్పుకొచ్చింది.'కానీ రెండోసారి కూడా అలా జరిగేప్పుడు నన్ను తాకే ఆ చేయిని పట్టుకున్నాను. అది ఆ బాడీగార్డే'. నాకు చాలా ఆశ్చర్యం అనిపించింది. అసహ్యించుకుని ముందుకు కదిలిపోయాను. "ఏమి చేయాలి? వారికి ఇంగ్లీషు, హిందీ రాదు. అందుకే వారిని వదిలేశాను. అంతకు మించి ఏమి చేయగలను' అని చెప్పుకొచ్చింది. షూటింగ్‌కు వెళ్లేప్పుడు ఎలా వ్యవహరించాలో నా తల్లి నాకు చెప్పిందని అవికా తెలిపింది. శరీరాన్ని తాకుతారని తెలిపింది. మనం నివసిస్తున్న సమాజంలో కొన్ని నమ్మ శక్యం కానివి జరుగుతుంటాయి' అని అవికా గోర్ తెలిపింది.అవికా 2013లో టాలీవుడ్ లోకి కూడా ప్రవేశించింది. ఆమె తెలుగు, హిందీ, కన్నడ సినిమాల్లో నటించింది. త్వరలో ఆమె హిందీ సినిమా 'బ్లడీ ఇష్క్'లో కనిపించబోతోంది.



# నాకు చరణ్‌కు పవన్ బాబాయ్ గొడవలు పెట్టేవాడు : సుస్మిత కొణిదెల



మెగాస్టార్ చిరంజీవి కూతురు సుస్మిత కొణిదెల నిర్మాణంలో వచ్చిన తాజా వెబ్ సిరీస్ 'పరువు'. గోల్డెన్ బాక్స్ ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై సుస్మిత కొణిదెల ఈ వెబ్ సిరీస్‌ను నిర్మించగా నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య నాగబాబు కీలక పాత్రలు పోషించారు. టాలీవుడ్ హీరోయిన్ నివేదా పేతురాజ్ కొన్ని రోజుల క్రితం పోలీసులతో గొడవపడినట్లు వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆ గొడవ అంతా ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా చేసినదే. అయితే ఈ వెబ్ సిరీస్ ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో జూన్ 14 నుంచి స్ట్రీమింగ్ అవుతుంది. ఇక ఈ వెబ్ సిరీస్‌కు పాజిటివ్ టాక్ రావడంతో తాజాగా సుస్మిత ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇక ఈ ఇంటర్వ్యూలో తన బాబాయ్ ఏపీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది సుస్మిత.ఈ ఇంటర్వ్యూలో సుస్మిత మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ బాబాయ్ డిప్యూటీ సీఎం అయినందుకు చాలా ఆనందంగా ఉంది. పవన్ బాబాయ్ మాతో ఎప్పుడు సరదాగా ఉండేవారు. నా చిన్నప్పుడు నాకు చరణ్ కు గొడవలు వచ్చేవి. అయితే ఆ గొడవలు వచ్చేది పవన్ బాబాయ్ వల్లే. ఆయన మా ఇద్దరి మధ్య గొడవ పెట్టి మేము కొట్టుకుంటుంటే సినిమాను చూసినట్లు చూస్తారు. అది సరదాగా ఉండేది. ఇప్పుడు గుర్తుతెచ్చుకుంటే నవ్వొస్తుంది. బాబాయ్ రాజకీయాల్లో సక్సెస్ అవ్వడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఆయన ప్రజల మనిషి. వారి కోసం ఆయన ఏదైనా చేస్తాడు' అంటూ సుస్మిత చెప్పుకోచ్చింది.